# తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల



- ఈనెల 18న నోటిఫికేషన్, 20 నుంచి దరఖాస్తు ప్రక్రియ
- దరఖాస్తుకు గడువు మే 18వ తేదీ
- అపరాధ రుసుముతో జూన్ 28 వరకు అవకాశం
- జూలై 5 నుంచి 9 వరకు ఎంసెట్..
- 5, 6 తేదీల్లో అగ్రికల్చర్, మెడికల్ స్ట్రీమ్
- జూలై 7, 8, 9 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలు


# తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల


- ఈనెల 18న నోటిఫికేషన్
- 20 నుంచి దరఖాస్తు ప్రక్రియ
- దరఖాస్తుకు గడువు మే 18వ తేదీ

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మెడిసిన్ స్ట్రీమ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఎంసెట్–21 షెడ్యూల్ విడుదలైంది. ఎంసెట్ నోటిఫికేషన్ ఈనెల 18న విడుదల కానుండగా.. ఈనెల 20 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. మే 18 వరకు దరఖాస్తుకు గడువుగా నిర్ధారించారు. అపరాధ రుసుముతో జూన్ 28 వరకు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. జూలై 5 నుంచి ఎంసెట్ పరీక్షలు సీబీటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో జరగనున్నాయి. జూలై 5, 6 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అగ్రికల్చర్, మెడికల్ స్ట్రీమ్ పరీక్షలు జరుగుతాయి. అలాగే జూలై 7, 8, 9 తేదీల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 23 టెస్ట్ జోన్ల పరిధిలోని 58 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### పరీక్ష షెడ్యూల్..

| | |
|---|---|
| దరఖాస్తుల నోటిఫికేషన్ | 18.03.2021 |
| ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం | 20.03.2021 |
| దరఖాస్తుకు చివరి తేదీ | 18.05.2021 |
| దరఖాస్తు సవరణ | 19.05.2021<br>27.05.2021 |
| రూ.250 అపరాధ రుసుముతో దరఖాస్తు | 28.05.2021 |
| రూ.500 అపరాధ రుసుముతో | 07.06.2021 |
| రూ.2,500 అపరాధ రుసుముతో | 17.06.2021 |
| రూ.5,000 అపరాధ రుసుముతో | 28.06.2021 |



### పరీక్ష తేదీలు

| | |
|---|---|
| అగ్రికల్చర్ అండ్ మెడిసిన్ స్ట్రీమ్ (ఉ.9 నుంచి మ.12 వరకు) | 05.07.2021 – 06.07.2021 |
| ఇంజనీరింగ్ స్ట్రీమ్ (మ.3 నుంచి సా.6 వరకు) | 07.07.2021,08.07.2021, 09.07.2021 |